స్వీట్లు తినిపించుకుంటున్న కాలనీ వాసులు

ఎమ్మెల్సీ కవిత విడుదలపై హర్షం

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 28: గ్రేటర్ 5వ డివిజన్‌లోని హనుమాన్‌నగర్ ఫేజ్-1 కాలనీలో ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టులో బెయిల్ రావడం పట్ల బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ ఆధారాలు చూపకుండా అక్రమంగా జైల్లో ఉంచడం రాజకీయ ప్రేరేపితమని ఆఖరికి న్యాయమే గెలిచిందని, ఇది ప్రతిపక్షాలకు చెంపపెట్టు అని అన్నారు. కార్యక్రమంలో మొట్ల శ్రీనివాస్, సిరిమల్లె ప్రవీణ్, కుమార్‌రెడ్డి, రాజ్‌కుమార్, వెంకటేశ్, సతీశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో అకాడమీ బాధ్యులు సంతోశ్, వెంకటేశ్

అంతర్జాతీయ కరాటే పోటీల్లో బంగారు పతకాలు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 28: బెంగళూర్‌లోని శివమొగ్గలో జరిగిన అంతర్జాతీయస్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో హనుమకొండ బీఎంఆర్ కరాటే డూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించారు. ఈ పోటీల్లో 6 దేశాలు, 17 రాష్ట్రాల నుంచి 2,300 మంది విద్యార్థులు రాగా తెలంగాణ రాష్ట్రం హనుమకొండ జిల్లా బీఎంఆర్ కరాటే డూ మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డివెన్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు. జి.వైష్ణవి కటాస్ విభాగంలో బంగారు, కుమిటి విభాగంలో వెండి, మహమ్మద్ ఆసియా కటాస్‌లో బంగారు, కుమిటిలో కాంస్య, సీహెచ్ శివాత్మిక కటాస్‌లో వెండి, కుమిటిలో బంగారు, ఎం.లాస్య కటాస్‌లో బంగారు, కుమిటిలో కాంస్య, బి.గుణశ్రీ కుమిటిలో బంగారు, కటాస్‌లో కాంస్య, బి.శ్రీమాన్ రావ్ కటాస్‌లో వెండి, కుమిటిలో బంగారు, కె.అభినయ్ కటాస్‌లో బంగారు, కుమిటిలో కాంస్య, వి.హిమానిశ్ కుమిటిలో సిల్వర్, కటాస్‌లో కాంస్య పతకాలు సాధించినట్లు అకాడమీ తెలంగాణ ప్రెసిడెంట్ బండారి సంతోశ్, సెక్రటరీ కర్రు వెంకటేశ్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఎంపీ కడియం కావ్య సన్మానించి అభినందించారు. కోచ్‌లు సీహెచ్.సుప్రియ, జి.వైష్ణవి, పి.దినేశ్, ఏ.గణేశ్, యూ.రణదీప్, సీహెచ్.కరుణాకర్, కే.వెంకటేశ్, ఎం.రాజు, ఏ.సాయివర్ధన్ అభినందించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన భూపెల్లి ఎల్లయ్య తండ్రి: వెంకటనర్సు, అలియాస్ నర్సయ్య, వయస్సు 70 సం.లు, వృత్తి రిటైర్డ్ ఎంప్లాయ్, నివాసం : ఇ.నెం. 24- 42/1, మందమర్రి, మంచిర్యాల్ జిల్లా గారు నాగపూరి లక్ష్మన్ తండ్రి: లేట్ సుధాకర్, వయస్సు: 32 సం.లు వృత్తి: వ్యాపారం, నివాసం. ఇ.నెం.: 11-23-2204/A, ఎల్.బి నగర్, వరంగల్ జిల్లా, గారితో ఈ క్రింద పేర్కొనబడిన షెడ్యూల్ దాఖలా ఆస్తి కొనుగోలు నిమిత్తము విక్రయ ఒప్పంద పత్రము చేయకొని కొంత మొత్తం బయానాగా ఇచ్చియున్నాడు. కావున క్రింద పేర్కొనబడిన ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నయెడల నేటి నుండి ఏడు (7) రోజులలో నాకు గాని, నా క్లయింటుకు గాని లిఖితపూర్వకంగా ఆధారంతో సంప్రదించగలరు. గడువులోపు ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు రానిచో నా క్లయింటు మిగిలిన డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. గడువు తదుపరి వచ్చు అభ్యంతరాలు ఆక్షేపణలు చెల్లనేవు మరియు అంగీకరించబడవు. నాగపూరి లక్ష్మన్ గారు షెడ్యూలులో చూపబడిన ఆస్తిని విక్రయ దస్తావేజులు డాక్యుమెంట్ నెం. 28258/2003 యస్. ఆర్.ఓ వరంగల్ (R.O) ద్వారా ఖరీదు చేసినారు.

షెడ్యూలు : ఎల్.బి నగర్, వరంగల్ జిల్లా లోని ఇ.నెం. 11-23-2204/A మొత్తం విస్తీరణం: 54 చ.గజాలు గల దానికి హద్దులు తూర్పు : ఇతరుల కాలి స్థలం, పడమర: సీసీ రోడ్, ఉత్తరం : ఇంటి నెం 11-23-2204/B సయూదా - బేగం . దక్షిణం : ఇంటి నెం 11-23-2204 పాషా గారు.

గమనిక : ఈ ప్రకటన నా క్లయింటు కోరికమేరకు ఇవ్వనైనది తేది. 27-08-2024

ఇట్లు **మార్గం అమరేందర్** M.Sc, LLM.,
అడ్వొకెట్-నోటరీ, దేశాయిపేట్ రోడ్, యల్.బి.నగర్ వరంగల్.
ఫోన్: 0870-2565304, సెల్: 9493319374

కేయూ పార్ట్‌టైమ్ లెక్చరర్స్ కార్యవర్గం ఎన్నిక

కిరణ్ గౌడ్

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 28: కాకతీయ యూనివర్సిటీలోని హ్యూమానిటీస్ బిల్డింగ్‌లో పార్ట్‌టైమ్ లెక్చరర్స్ అసోసియేషన్ సమావేశంలో కేయూ పార్ట్‌టైమ్ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా సోల్తి కిరణ్‌గౌడ్, జనరల్ సెక్రెటరీగా కె.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా సుభాష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజయ్‌కుమార్, ట్రెజరర్‌గా కేవీఎస్ నరేందర్, అడ్వైజర్‌గా ఎంకే సుమంత్, కోఆర్డినేటర్‌గా రాజేంద్రప్రసాద్ ఎన్నికైనట్లు తెలిపారు.

VAAGDEVI ENGINEERING COLLEGE
Autonomous, Accredited by NAAC with "A+" Grade
Private Un-Aided Non-Minority, Approved by AICTE, New Delhi & Affliated to JNTUH
Khammam Road, Bollikunta, Warangal - 506005, Telangana State.
EAPCET Code: VGWL

EAPCET- 2024 SPOT ADMISSIONS

A few seats are available in **ECE** branch. Interested eligible candidates who have not taken admission in any other institution can apply in person on or before **02-09-2024 by 02:00pm.** Students are advised to attend Spot Admissions with all Original Certificates and tuition fee. Admissions will be made as per the guidlines issued by the Convener TGEAPCET-2024.

Note: The Candidates admitted under Spot Admissions are not eligible for any fee reimbursement/ Scholarship.

Date: 28-08-2024 Sd/-Principal

Contact No. 8886536969 | www.vecw.edu.in

SUMATHI REDDY INSTITUTE OF TECHNOLOGY FOR WOMEN
Learning at its best
(SR Educational Academy)
College Code | SRIW
Ananthasagar, Hasanparthy, Hanumakonda - 506 371
Email: principal@sritw.org, www.sritw.org
Mobile: +91 90526 36390, 96181 22472
Approved by AICTE | Affiliated to JNTUH | Accredited by NAAC with 'A' Grade | Accredited by NBA

SPOT ADMISSIONS : TGEAPCET- 2024-25

Few seats are available in **I-B.Tech CSE, CSE(AI&ML), CSE(DS), CSE(Cyber Security) and ECE** branches for the academic year 2024-25. Interested eligible candidates who have not taken admission in any other institution can attend for Spot Admissions on **31.08.2024 at 10:00a.m.** Students are advised to attend Spot Admissions with all original certificates and necessary fee.

Admissions will be made as per the guidelines issued by the Convenor, TGEAPCET-2024.

Note: The Candidates admitted under Spot Admissions are not eligible for fee reimbursement/scholarship.

Date:29.08.2024 Sd/- Secretary & Correspondent

KAKATIYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
WARANGAL-506015
(An Autonomous Institute under Kakatiya University, Warangal)
NIRF 2024 Rank Band: 201-300; NAAC-'A' Graded Institute; ISO 9001:2015
Ph No. 7382564888, 9392055211 website: www.kitsw.ac.in

SPOT ADMISSIONS – FIRST YEAR B.TECH.
Date: 30.08.2024 (Friday); Time: 11.00 a.m.
Few seats are available in ECI, EEE, ME & CE
For more details, please visit college website: www.kitsw.ac.in

Candidates may attend for spot admission with all original certificates (TGEAPCET-2024 Hall Ticket/Rank Card, SSC Memo, Intermediate Marks Memo, Study Certificates, Caste Certificate, Transfer Certificate etc.) along with the Tuition fee/Other fee of **Rs. 1,35,500/- at 11.00 a.m. on 30.08.2024** at the office of the Institute. A processing fee of Rs. 1300/- or Rs. 2100/- will be collected from TGEAPCET-2024 Qualified or Not Qualified candidates respectively.

Spot admissions will be made as per the guidelines prescribed by the Convener, TGEAPCET-2024 (Admissions).

CONTACT FOR SPOT ADMISSIONS: 9866111404

Date: 28.08.2024 Sd/- CHAIRMAN

ఊరంతా ఒకేసారి బోనాలు

- రాష్ట్రంలోనే న్యూశాయంపేట ప్రత్యేకత
- గురువారం నిర్వహించడం ఆనవాయితీ
- నేడు బోనాల పండుగ

ఆలయంలోని పోచమ్మ తల్లి విగ్రహం

న్యూశాయంపేట, ఆగస్టు 28: ఊరంతా ఒకేరోజు బోనం ఎత్తుతుంది. అది కూడా గురువారం. ఇలాంటి ఆచారం రాష్ట్రంలోనే అరుదు. రాష్ట్రమంతా శ్రావణం, ఆషాఢ మాసాల్లో బోనాలు చేస్తారు. అవన్నీ వాడకట్టు, కులాల వారీగా నిర్వహిస్తారు. కానీ వరంగల్ నగరంలోని న్యూశాయంపేటలో మాత్రం ప్రత్యేకం. కులాలకు అతీతంగా ఊరు ఊరంతా పోచమ్మ బోనాలు చెల్లించడం విశేషం. అన్ని ప్రాంతాల్లో బుధ, శుక్ర, ఆదివారాల్లో జరుపుకుంటారు. ఇక్కడ మాత్రం గురువారం ప్రత్యేకంగా బోనాలు జరుపుకుంటారు. శాలీవాహనులు(కుమ్మరులు) పూజారులుగా ఉంటారు.

కుమ్మరులే పూజారులు

న్యూశాయంపేట పోచమ్మ, కనకదుర్గమ్మ ఆలయంలో అనాదిగా శాలివాహనులు (కుమ్మరులు) పూజారులుగా కొనసాగుతున్నారు. పూజా కార్యక్రమాల్లో వీరిదే ప్రధాన పాత్ర. పాత కాలంలో దేవత పూనిన మహిళ ఊరుతిరిగే క్రమంలో అన్ని దారుల్లో కూడళ్ల వద్ద కాళ్లకు నీళ్లు పోసి యాటలు (గొర్రెలు) బలిచ్చి మొక్కులు చెల్లించేవారు. ఇప్పటికీ పోచమ్మతల్లి విగ్రహాన్ని ఊరేగించి ప్రతి కూడలిలో యాటలు బలివ్వడం కొనసాగిస్తున్నారు.

ఊరంతా సందడి

పూర్వం పోచమ్మ పండుగ అంటే న్యూశాయంపేట వాసులకు వారం రోజుల సందడి ఉండేది. బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన పద్మశాలీలు, గ్రామస్తులు వారం రోజుల ముందే గ్రామానికి చేరుకునేవారు. వారి రాకతో ఊరంతా సందడిగా ఉండేది. పండుగ సందర్భంగా ఇతర ప్రాంతాల నుంచి వారంరోజులు ఇక్కడే ఉండి వ్యాపారం చేసుకునేవారు. ప్రస్తుతం అందరి రాకతో న్యూశాయంపేట జాతరను తలపిస్తోంది.

ప్రత్యేక ఆకర్షణగా మేకపోతుల బండి

పోచమ్మ బోనాల సందర్భంగా యాదవులు ఏర్పాటు చేసే మేకపోతుల బండి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. మేకల బండితో ఆడపడుచులు బోనాలు ఎత్తుకొని, యాదవుల డోలు చప్పుళ్లతో వెళ్లి మొక్కులు చెల్లిస్తారు.

ఘనంగా నిర్వహిస్తాం

పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహిస్తాం. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సకల ఏర్పాట్లు చేశాం. న్యూశాయంపేటలో అన్నిచోట్ల ఇప్పటికే ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశాం. శానిటేషన్ పనులు పూర్తయ్యాయి. రోడ్లన్నీ శుభ్రం చేయించాం. రాష్ట్రంలో న్యూశాయంపేట బోనాలకు గుర్తింపు తీసుకురావడానికి స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ప్రయత్నిస్తున్నాం.

– మామిండ్ల రాజు, కార్పొరేటర్

గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు ఘనస్వాగతం

నిట్‌లో గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీపీ అంబర్ కిశోర్‌ఝా, చిత్రంలో కలెక్టర్ ప్రావీణ్య

గవర్నర్‌తో మంత్రి పొంగులేటి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్‌ఖాన్

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 28: హనుమకొండ, వరంగల్ జిల్లాల పర్యటన కోసం బుధవారం నిట్ గెస్ట్‌హౌస్‌కు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఘనంగా స్వాగతం పలికారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మేయర్ గుండు సుధారాణి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్యశారద, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, డీఎఫ్‌వోలు అనూజ్ అగర్వాల్, లావణ్య, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పుష్పగుచ్ఛాలు అందించారు.

ఆర్ట్స్‌కాలేజీలో..

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హెలికాప్టర్‌లో హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌కు రాగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీనివాస్‌రెడ్డి హెలిపాడ్ వద్ద పుష్పగుచ్ఛాలు అందించి ఘనస్వాగతం పలికారు. మేయర్ గుండు సుధారాణి, శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి ఉన్నారు.

గవర్నర్‌ను కలిసిన అజీజ్‌ఖాన్

హనుమకొండ కలెక్టరేట్‌కు వచ్చిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఉమ్మడి వరంగల్ జిల్లా ఓలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

నేడు డయల్ యువర్ డీఎం

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 28: హనుమకొండ డిపో పరిధిలో గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలోని జమ్మికుంట, వేలేరు, ఐనవోలు, పర్వతగిరి, సంగెం, ఖిలావరంగల్, హనుమకొండ, హసన్‌పర్తి, కమలాపూర్, వరంగల్, హనుమకొండ, కాజీపేట మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు సలహాలు, సూచనలను ఇవ్వాలని కోరారు. గురువారం ఉదయం 11.12 గంటల వరకు 9959226049 నంబర్‌కు ఫోన్ చేయాలని డీఎం తెలిపారు.

డిగ్రీ 2, 4 సెమిస్టర్ల ఫలితాలు విడుదల

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 28: కేయూ డిగ్రీ (బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ) రెండో, నాలుగో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పెరటి పి.మల్లారెడ్డి విడుదల చేశారు. రెండో సెమిస్టర్‌లో 28శాతం, నాలుగో సెమిస్టర్‌లో 36శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎస్. నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారిణి డాక్టర్ తిరుమలాదేవి వెల్లడించారు. మరిన్ని వివరాలు www. kakatiya.ac.in లో చూడాలని తెలిపారు. కార్యక్రమంలో క్యాంపు ఆఫీసర్లు అసిం ఇక్బాల్, సమ్మయ్య తోపాటు సహాయ రిజిస్ట్రార్ ఆర్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

దామెర, ఆగస్టు 28: ప్రజలు డెంగీ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ డాక్టర్ మంజుల సూచించారు. బుధవారం ల్యాదెళ్ల, కోగిల్వాయి, ఊరుగొండ సబ్‌సెంటర్లలో జ్వరంతో వచ్చిన రోగులకు ఆమె వైద్యం చేశారు. అనంతరం మాట్లాడుతూ రోజురోజుకూ జ్వర బాధితులు పెరుగుతున్నారని, ప్రజలు ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. జ్వరం వస్తే వెంటనే ఆరోగ్య ఉపకేంద్రంలో వైద్యం పొందాలని సూచించారు. పీహెచ్‌సీ సూపర్‌వైజర్ శ్రీకాంత్, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

ట్రస్ట్‌కు రూ.5లక్షల విరాళం

వేములవాడ టౌన్, ఆగస్టు 28: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి వాస్తవ్యుడు ఈగ రమేశ్ రూ.5లక్షల విరాళం అందజేశారు. విరాళానికి సంబంధించిన చెక్కును ఆలయ కార్యాలయంలో ఈవో వినోద్‌రెడ్డికి ఇచ్చారు. తర్వాత ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట పర్యవేక్షకుడు వెల్లి సంతోష్, సీనియర్ అసిస్టెంట్ భీమేశ్వర్, కుమార్ ఉన్నారు.

ఈవో వినోద్‌రెడ్డికి చెక్కు అందజేస్తున్న భక్తుడు రమేశ్

నాణ్యమైన వస్తువులు వినియోగించాలి

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న శ్రీహరి

ధర్మసాగర్, ఆగస్టు 28: నాణ్యమైన వస్తువులను వినియోగించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వెస్టేజీ మార్కెటింగ్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ లభిస్తున్న నాణ్యమైన, ఆరోగ్యకరమైన వస్తువులను వినియోదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యాలయ నిర్వాహకుడు బైరి అశోక్, గ్రామస్తులు గుర్రపు ప్రసాద్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావును సన్మానిస్తున్న టీఎన్‌జీవోస్ నేతలు

వరంగల్, ఆగస్టు 28 : ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘ నేతలు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీదర్‌రావును స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గజమాలతో సత్కరించారు. ఉద్యోగుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. టీఎన్‌జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరి వేణు గోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, కేంద్ర సంఘం నాయకులు శ్యామ్‌సుందర్, సారంగపాణి, మొయీజ్, లక్ష్మిప్రసాద్, జిల్లా నేతలు సురేశ్, రాజేశ్‌ఖన్నా, నరేశ్, ప్రణయ్, రాజేశ్వర్, ఉదయ్, భగవాన్ రెడ్డి, మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు

కులగణన తర్వాతే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న స్వామి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 28: కుల గణన తర్వాతే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీఎన్ స్వామి డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ ఉపకులాలను మాల, మాదిగ కులాలతో కలపొద్దని, దళితుల్లో అత్యంత వెనుకబడిన ఉపకులాలను ఏ వర్గంలో చేర్చి, 5శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ విధివిధానాలను రూపొందించేందుకు రిటైర్డ్ జడ్జితో కమిషన్‌ను వేయాలని, ఎస్సీ ఉపకులాలకు కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు త్రికోవెళ భిక్షపతి, ప్రణయ్, రంజిత్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిధుల వినియోగంపై అసత్య ఆరోపణలు

రోహిణి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బుచ్చిరెడ్డి

వరంగల్, ఆగస్టు 28: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నిధులు దుర్వినియోగం చేశారని రోహిణి హాస్పిటల్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బుచ్చిరెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం సుబేదారిలోని హాస్పిటల్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2023 మేలో సీఐడీ అధికారులు హాస్పిటల్‌ను సందర్శించి సీఎంఆర్ఎఫ్‌లో చూపిన ఆధారాలపై విచారణ జరిపారని తెలిపారు. ఆరోపణల్లో చూపిన బిల్లులు రోహిణి హాస్పిటల్‌కు చెందినవి కావని వారు నిర్ధారించుకున్నారని పేర్కొన్నారు. హాస్పిటల్ అందించిన వివరాలకు సీఐడీ అధికారుల వద్ద వివరాలకు తేడా ఉందని, తమ హాస్పిటల్‌లో చికిత్స పొందిన రోగి ఐపీ నంబర్‌ను ఇతర వ్యక్తి పేరుపై తప్పుడు పత్రాలు సృష్టించారని వివరించారు. అందులో పేర్కొన్న డాక్టర్ తమ హాస్పిటల్‌లో లేరని, ఆ డాక్టర్ తమకు తెలియదని, అక్రమార్కులు తమ హాస్పిటల్ పేరు వాడుకున్నారని ఈ ఘటన ద్వారా తెలిసిందని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ మంజూరు చేసే ముందు హాస్పిటల్‌కు ఫోన్ చేసి వారి వద్ద ఉన్న వివరాలను పోల్చి చూసుకుంటారని తెలిపారు. తమ వద్ద చికిత్స పొందుతున్నట్లు నిర్ధారించుకున్నాకే వారికి ఆర్థికసాయం మంజూరవుతుందని వివరించారు. తాము పేదలకు అందుబాటులో ఉండే ఫీజులతో నిజాయితీగా వైద్యసేవలు అందిస్తున్నామని, హాస్పిటల్‌పై వస్తున్న ఆరోపణలను నమ్మొద్దని కోరారు. రోహిణి హాస్పిటల్ ఎండీ డాక్టర్ క్రాంతిరావు, డాక్టర్ బోస్ పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ బుచ్చిరెడ్డి

బోనాలతో పోచమ్మ ఆలయానికి వెళ్తున్న మహిళలు

ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

ఆత్మకూరు, ఆగస్టు 28: మండల కేంద్రంలో బోనాల పండుగ బుధవారం ఘనంగా జరిగింది. మహిళలు బోనాలు ఎత్తుకొని మంగళవాయిద్యాల నడుమ పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యంగా చెల్లించారు. పసుపు, కుంకుమలు చల్లి నూతన వస్త్రాలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టారు.

రోడ్డుపై గుంతలో పడి ఒకరి మృతి

ఆత్మకూరు, ఆగస్టు 28: రోడ్డుపై గుంతలో పడి తీవ్ర గాయాల పాలై దవాఖానలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి బుధవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ మండిబజారుకు చెందిన గఫూర్(38) ఈనెల 26న పరకాలకు టైల్స్ వర్క్ చేసేందుకు బత్తుల లక్ష్మణ్‌తో కలిసి బైక్‌పై వెళ్లి, పని ముగించుకొని ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో ఆత్మకూరు మండలం కొత్తగట్టు శివారులో రోడ్డుపై గుంతలో పడ్డారు. ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం 108లో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ గఫూర్ మంగళవారం మృతిచెందాడు. అతడి భార్య నజియా సుల్తానా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మనస్తాపంతో గడ్డిమందు తాగి ఆత్మహత్య

భీమదేవరపల్లి, ఆగస్టు 28: అనారోగ్యంతో మనస్తాపం చెంది ఒకరు గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన నాగిళ్ల యాదగిరి(40) కిడ్నీల సమస్యతో బాధపడుతున్నాడు. ఎన్ని హాస్పిటళ్లు తిరిగినా నయం కాలేదు. దీంతో మనస్తాపం చెంది ఈనెల 12వ తేదీన గడ్డిమందు తాగాడు. గ్రామస్తులు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్సపొందుతూ బుధవారం మృతిచెందాడు. భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై నంద్రు సాయిబాబు తెలిపారు.

గూనిపర్తిలో వివరాలు సేకరిస్తున్న ఏవో లక్ష్మారెడ్డి

రుణమాఫీ కాని రైతుల వివరాల సేకరణ

కమలాపూర్, ఆగస్టు 28: మండలంలోని గూనిపర్తి, మాదన్నపేట గ్రామాల్లో రుణమాఫీ కాని రైతుల వివరాలను సేకరించినట్లు మండల వ్యవసాయాధికారి జాలి లక్ష్మారెడ్డి బుధవారం తెలిపారు. ఏ కారణంతోనైనా రుణమాఫీ కాని రైతుల నుంచి కుటుంబ సభ్యుల వివరాలను ఉన్నతాధికారుల ఆదేశాలతో సేకరించి సంబంధిత పోర్టల్‌లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు. రైతుల ధ్రువీకరణ పత్రాలతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు జిరాక్స్‌లు తీసుకుంటున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

WANTED HOSPITAL STAFF

★Pharmacy Boys, Operation Theater Boys & Receptionist / సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2 PM.
NTW-0418

PLOTS FOR SALE